

10వ డివిజన్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్

# అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి

- పోరాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టొద్దు
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- 10వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

హనుమకొండ, నవంబర్ 4 : అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం 10వ డివిజన్ మచిలీబజార్, కాపువాడ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు బోనాలు, హారతులతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం దాస్యం ఇంటింటికీ తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా తెలంగాణకు రోడ్లు, నీళ్లు, కరెంటు తేని మోసగాళ్ల పార్టీలు కాంగ్రెస్, బీజేపీ అని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ దొంగల చేతుల్లో పెట్టవద్దన్నారు. గతంలో తెలంగాణను ఆంధ్రాలో కలపడం వల్ల వెనుకబాటుకు గురయ్యామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేసి అదే తప్పు మళ్లీ చేయొద్దని వేడుకున్నారు. ప్రతిపక్షాలు కేవలం ఎన్నికల అప్పుడే వస్తాయని, కల్లబొల్లి మాటలు చెప్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, నాయకుడు పులి రజినీకాంత్, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, నయీమొద్దీన్, మాజీ కార్పొరేటర్ పులి సారంగపాణి, డివిజన్ అధ్యక్షుడు ఖలీల్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి చేరికలు..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి. 10వ డివిజన్‌కు చెందిన రెండు వందల మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాపువాడలోని మాతా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరాజొద్దీన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకుడు కోన శ్రీకర్ సమక్షంలో పల్లం రమేశ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి దాస్యం వినయ్ భాస్కర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, 10వ డివిజన్ అధ్యక్షుడు ఖలీల్ పాల్గొన్నారు. అలాగే గ్రేటర్ వరంగల్ 51వ డివిజన్‌కు చెందిన 50 మందికి పైగా యువకులు హనుమకొండ బీఆర్‌ఎస్ కార్యాలయంలో దాస్యం సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై ప్రతిపక్షాల కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారన్నారు. వీరు 51వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు, డివిజన్ అధ్యక్షుడు గంగాధరి రాజు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు కోన శ్రీకర్, శ్యామ్ పాల్గొన్నారు.



హనుమకొండ : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

## మూడు గంటల కరెంటు చాలన్న

# కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే నట్టేట మునిగినట్లే..
- ఆ పార్టీ నాయకులను నియోజకవర్గంలో కాలుపెట్టనివ్వొద్దు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మేఘ్యా తండాలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 4 : గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి బాట పట్టించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం ఆయన కాన్వాయిగూడెం, కొత్తతండా, మేఘ్యాతండా, బలుసుల తండా, అమర్‌సింగ్ తండా, రంగి తండా, బత్తాయితోట తండా, శంకర్ తండా, సర్పంచ్ తండాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో నృత్యం, బతుకమ్మలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఆయా తండాల్లో మంత్రి ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ, ఓటు అభ్యర్థించారు. ఆయా తండాల్లో ఎర్రబెల్లి మాట్లాడుతూ.. సుమారు రూ.కోటి వెచ్చించి ఒక్కో గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గిరిజనులు, ఆదివాసీల ఏండ్ల గోసను సీఎం కేసీఆర్ ఎడబాపి, వారి అభివృద్ధికి పాటుపడుతుంటే, ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. కాం గ్రెస్, బీజేపీని నమ్ముకుంటే నట్టేట మునుగుతామన్నారు. 3 గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్‌ను రైతులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను విభజించి పాలించే కుట్ర లు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీ నేతలను నియోజకవర్గంలో కాలుపెట్టనివ్వొద్దన్నారు. మన కోసం తపన పడుతున్న కేసీఆర్‌కు గెలిపించుకోవాలన్నారు. కాన్వాయిగూడెంలో కాసాని మల్లమ్మ అనే వృద్ధురాలిని మంత్రి ఆప్యాయంగా పలుకరించి అక్కున చేర్చుకున్నారు. 'అవ్వా బాగున్నావా.. పింఛన్ వస్తొందా.. ఓటు ఏవలికేస్తావు' అని పలుకరించగా, నీకే వేస్తాను కొడుకా' అంటూ మల్లమ్మ బదులివ్వడంతో మంత్రి సం తోషం వ్యక్తం చేశారు.

### బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రాయపర్తి యాదవ సంఘం నాయకులు మద్దతు పలికారు. అలాగే తొర్రూరు మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు వీరమనేని రాజు, ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేముల రఘు బీఆర్‌ఎస్‌లో చేరగా, మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయి లు - మాధవి దంపతులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు సోమేశ్వర్‌రావు, గోపాల్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, జిల్లా, మండల రైతుబంధు సభ్యులు కిశోర్‌రెడ్డి, సోమనర్సింహారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజ య్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, విజయ, సబిత, మాజీ జడ్పీటీసీ కమలాకర్‌నాయ క్, నాయకులు యాదగిరిరావు, సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, మనోహర్, సుధాకర్, సత్యానారాయణ, ఆంజనేయులు, అం జయ్య, చంద్రయ్య, రాజుయాదవ్, కుమార్‌యాదవ్, యూత్ నాయకులు హరీశ్, అనుదీప్, యాకన్న పాల్గొన్నారు.



నామినేషన్ కోసం మంత్రి దయాకర్‌రావుకు రూ.10వేలు విరాళం ఇస్తున్న మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దంపతులు

# భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలి
- కాంగ్రెస్ నయవంచన పార్టీ
- దానికి ఓటేస్తే అంధకారమే..
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖిలావరంగల్, నవంబర్ 4 : ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేసి పరకాల నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బొల్లికుంటలో కాగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత, మత రాజకీయాలు నచ్చకనే ఆ పార్టీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో పసునూరి కుమారస్వామి, ఎల్లయ్య, రాజు, దయాకర్, పుచ్చ రాజు, గజవెల్లి ధనుంజయ, నవీన్, ఎస్ అవీఫ్, అరుణ్, బాబు, నవనీత్, వరప్రసాద్, ఏలియా, ఇమాన్యుయేల్, పుచ్చ బాబు, బొజ్జం సదానందం, గట్టికొప్పుల గంగులు, బొజ్జం సంజీవకుమార్, చవ్వా కుమారస్వామి ఉన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గద్దె బాబు, సొసైటీ వైస్ చైర్‌పర్సన్ సోల్తీ భూమాత పాల్గొన్నారు.

### గీసుగొండలో..

గీసుగొండ : కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రాష్ట్రం అంధకారమవుతుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో 24 గంటల కరెంటు లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సీఎం కేసీఆర్ ఇస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు రాక పంటలు పండక రైతుల వలసలు పోయారని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను దోచి పెద్దలకు పెడుతోందన్నారు. ఆ రెండు పార్టీలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో అభివృద్ధి జరిగిందన్నారు. తొమ్మిదేండ్లలో పరకాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తే మరింతా అభివృద్ధి చేస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తుమ్మనపల్లి బాబురావు, నాయకులు మోటం స్వామి, మంద భిక్షపతి, ముదిరాజ్ సంఘం కార్యదర్శి పెండ్యాల సతీశ్ ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మండలాధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు సిందె విజయ్, కార్యదర్శి తుమ్మనపల్లి నరేశ్, ఉప సర్పంచ్ కమలాకర్, నాయకులు కోట రఘుపతిరెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.



ఖిలావరంగల్ : బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## బీఆర్‌ఎస్‌లోకి రాకేశ్‌రెడ్డి

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్
- ఎమ్మెల్సీలు కడియం, పల్లా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేరిక

హనుమకొండ, నవంబర్ 4 : రెండు,మూడు రోజుల క్రితం బీజేపీకి రాజీనామా చేసిన ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ నుంచి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టికెట్ ఆశించి, రాకవపోవడంతో మనస్తాపం చెందిన రాకేశ్‌రెడ్డి, కమలం పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ అభ్యర్థులు, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

